ప్రజాశక్తి

బుధవారం 3 సెప్టెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

డేటా సెంటర్‌తో

టెక్నాలజీ హబ్‌గా విశాఖ

కంపెనీల సిఇఒలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

- సరుకు రవాణాలో తూర్పు తీరంలో ఎపినే మేటి
- అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ ఏర్పాటు
- 1991 ఆర్థిక సంస్కరణలకు నేనే ఆద్యుడును
- ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

భవిష్యత్తులో రాబోతున్న డేటా సెంటర్‌తో విశాఖ దేశంలో టెక్నాలజీ హబ్‌గా మారనుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. లాజిస్టిక్స్ రంగంలో ఎపిని 'గేట్ వే ఆఫ్ ఈస్ట్ కోస్ట్'గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం విశాఖలోని నోవోటల్ హోటల్‌లో ఈస్ట్ కోస్ట్ మారిటైం లాజిస్టిక్స్ సమ్మిట్ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మారిటైం లాజిస్టిక్స్‌కు సంబంధించిన రెండు వేర్వేరు పుస్తకాలను సభా వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1991లో ఆర్థిక సంస్కరణలకు తానే ఆద్యుడనని, ఆ తర్వాత ఐటి రంగంలో విప్లవాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెచ్చిందీ తానేనని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఎపిలో అగ్రిటెక్, ఫుడ్ ప్రోసెసింగ్ వంటి రంగాలకు లాజిస్టిక్స్ కీలకమన్నారు. ఎయిర్ కార్గో విశాఖపట్నం నుంచి అభివృద్ధి కావాలని షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ రౌండ్ టేబుల్ సిఇఒల సదస్సులో ప్రతినిధులు కోరారని తెలిపారు. ఆ మేరకు విశాఖ, అమరావతి, తిరుపతిల్లో ప్రయత్నాలు చేపడతామన్నారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు త్వరలో అందుబాటులోకి రాబోతుందని, రాష్ట్రంలో మరిన్ని విమానాశ్రయాలు, ఆరు పోర్టులు రాబోతున్నాయన్నారు. రాష్ట్రంలో గోదావరి నది ద్వారా అంతర్గత జల రవాణాతో మహారాష్ట్ర కూడా కార్గో రవాణా చేయాలని భావిస్తోందని, మిగతా 2లో..

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న సిఐటియు నాయకులు

ఇఒఐల పేరిట ఉక్కు ప్రైవేటీకరణ తగదు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, తొలగించిన ఐదు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు డిమాండ్ చేశారు. మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో రిలే దీక్షలు కొనసాగాయి. సిఐటియు మద్దిలపాలెంజోన్ కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌ను ఇఒఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్)ల పేరిట 44 ముక్కలుగా చేసి కాంట్రాక్టర్లకు కట్టబెట్టడం సరికాదన్నారు. ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకే ఈ చర్యలని పేర్కొన్నారు. తక్షణం తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు వి.కృష్ణారావు మాట్లాడుతూ దొడ్డిదారిన స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. జోన్ అధ్యక్షులు అప్పలరాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్రైవేటీకరణపై ప్రజలలో విస్తృత ప్రచారం చేస్తామని, ఈ నెల 4 నుండి 10 వరకు పాదయాత్రలు నిర్వహిస్తామని తెలిపారు. దీక్షలో జోన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.నరేంద్ర కుమార్, నాయకులు కుమారి, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాయుడు, ఆర్.శ్రీను, పిఎన్ఎం నాయకులు ఎం.చంటి తదితరులు పాల్గొన్నారు.

రద్దీకి తగినట్లుగా ఆర్టీసీ బస్సులు పెంచాలి : ఐద్వా

వార్త 8లో..

గిరి గ్రామాలకు గ్యాస్ సరఫరా చేయాలి

వార్త 8లో..

శతశాతం ఉత్తీర్ణత లక్ష్యం

వార్త 8లో..

పరిశ్రమల నిర్వహణకు సహకారం

కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్: పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, వివిధ విభాగాల అధికారులతో కలెక్టరేట్ సమావేశ భవనంలో మంగళవారం డిఐఇపిసి (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ అండ్ ప్రమోషన్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై మాట్లాడారు. పారిశ్రామికవాడల్లో అవస్థాపనా సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఎపిఐఐసి ద్వారా కేటాయించిన భూముల్లో నిర్ణీత సమయంలో సదరు నిర్వాహకులు పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐలా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు స్పందించిన కలెక్టర్ ఆటోనగర్, ఐటీ హిల్స్ ప్రాంతంలో ప్రత్యేక బస్టాప్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు. ఈ నెలలో జరిగిన ఎస్‌విసి మీటింగ్‌లో 6 ఇన్వెస్ట్మెంట్ క్లైమలకుగాను రూ. .25,80,487 లను మంజూరు చేయటమైనదని తెలిపారు. విశ్వకర్మయోజన ద్వారా అర్హులకు ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం ఆదిశేషు, ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, ఎపిఐఐసి జెడ్ఎం సింహాచలం, పిసిబి ఈఈ ముకుందరావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

6న జిల్లా సమీక్షా సమావేశం

విశాఖ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం (డిఆర్‌సి) ఈ నెల 6న ఉదయం 10 గంటలకు జిల్లా ఇంఛార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన కలక్టరేట్‌లో జరగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు.జిల్లాలో పార్లమెంట్ సభ్యులు,శాసన మండలిసభ్యులు, శాసనసభ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ ప్రకటనలో సూచించారు.

పటిష్ట ప్రణాళికలతో జిసిసి

- సరికొత్త లోగో ఆవిష్కరణ
- నాణ్యత, ఆకర్షణీయ పద్ధతుల్లో జనం ముందుకు..
- అరకు కాఫీకి మరింత ప్రాధాన్యం
- 'ప్రజాశక్తి'తో జిసిసి ఎమ్‌డి కల్పనా కుమారి

ప్రజాశక్తి - విశాఖపట్నం

గిరిజన సహకార సంస్థ (జిసిసి) పటిష్ట ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్టు సంస్థ ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. తనను కలిసిన 'ప్రజాశక్తి'తో ఆమె పలు విషయాలపై ముచ్చటించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా సరికొత్త లోగోను ఆవిష్కరించినట్టు తెలిపారు. ఇప్పటి వరకూ మార్కెట్‌లో చలామణీలో ఉన్న తమ ఉత్పత్తులకు సరికొత్త అంతర్జాతీయ బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అన్ని ప్రొడక్ట్స్ తాలూకా బాటిల్స్, ప్యాకింగ్స్, లేబుల్స్‌ను ఆకర్షణీయంగా, వినియోగదారుల మనసులను దోచేకునే విధంగా తీర్చిదిద్దామన్నారు. సరికొత్తగా మార్కెట్‌లోకి వస్తున్నట్టు తెలిపారు. అరకు కాఫీ, ఇతర అంశాలపైనా ఆమె పలు వివరాలు వెల్లడించారు. అవి ఆమె మాటల్లోనే..

అరకు కాఫీ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

అంతర్జాతీయ ప్రమాణాలతో

ఆర్గానిక్ సర్టిఫికెట్‌ను అరకు కాఫీ పొందింది. ఇదెంతో గర్వకారణం. తూర్పు కనుమలు అడవులలో గిరిజనులచే సంప్రదాయంగా పండించే ఈ కాఫీకి ఎంతో ప్రతిష్ట ఉంది.

ఎటువంటి ఎరువులూ ఉపయోగించకుండా సాగుచేసే ఈ ఆర్గానిక్ కాఫీకి మంచి డిమాండ్ ఉంది. వివిధ పరిణామాల్లో ప్యాక్ చేస్తూ, ఇనిస్టెంట్ పౌడర్‌నూ అందిస్తున్నాం. ముఖ్యమంత్రి నారా మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

టెక్నాలజీ హబ్‌గా విశాఖ

కర్నాటకలోని కొన్ని ప్రాంతాలకు కూడా ఎపిలోని పోర్టులు అనుసంధానం చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని అన్నారు. మారిటైం లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశ వ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో హేండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సిఇఒలతో సెషన్ వన్‌లో విశాఖలోని నోవోటల్ హోటల్‌లో చంద్రబాబు రౌండ్ టేబుల్ నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్రమోడీని చాలా బాగా పనిచేస్తున్నారని, దేశ ఆర్థిక వ్యవస్థ గతంలో ప్రపంచంలో 11వ స్థానంలో ఉండగా గడిచిన ఏడేళ్లలో నాలుగో స్థానానికి వచ్చిందని అన్నారు. ప్రధాని ఆర్థిక సంస్కరణలతో 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా దేశం నడుస్తుందని తెలిపారు. ఎపి స్వర్ణాంధ్ర ప్రదేశ్ వైపు పరుగులు తీయబోతుందన్నారు. లోకల్ మార్కెట్ నుంచి గ్లోబల్ మార్కెట్ వైపు దేశం యావత్తూ ప్రయాణం చేస్తుందన్నారు.

అనకాపల్లిలో ప్రైవేట్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం

అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, వారువిశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారని సిఎం తెలిపారు. దీనికి అనుబంధంగా టౌన్‌షిప్ ఇతర ఆర్థిక కార్యకలాపాలు పెరగనున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతి రంగానికి టెక్నాలజీ ఎఐ, బ్లాక్‌చైన్, తదితర సాంకేతికతలను అనుసంధానిస్తామన్నారు. ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై మాత్రం ఆయన కనీసం నోరు విప్పలేదు.

పెన్నుతో రాసుకున్న చంద్రబాబు

మంగళవారం నోవోటల్‌లో 'షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్' సిఇఒలతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సుమారు 14 మంది వెల్లడించిన అభిప్రాయాలను పెన్ను తీసి తనతో తెచ్చుకున్న డైరీలో రాసుకోవడం కనిపించింది. ఈ సెషన్‌లో జెఎన్ బక్షి కంపెనీ తరపున శర్మ, ఎస్సార్ పోర్టుల నుంచి ఆశిష్, అదానీ గంగవరం పోర్టు నుంచి కంపెనీ సిఇఒ పాల్గొన్నారు. శ్రావణ్ షిప్పింగ్ కంపెనీ నుంచి జి సాంబశివరావు సిఎం చంద్రబాబుతో మాట్లాడుతూ 'విశాఖ సరుకు రవాణాకు పెద్ద హబ్, ఇక్కడ నుంచి ఎయిర్ కార్గో పెరగాల్సిన అవసరం ఉంది' అని అన్నారు. గడచిన నాలుగేళ్ల నుంచి సీ ఫుడ్ ఉత్పత్తులు, సెజ్‌ల ఉత్పత్తుల ఎగుమతులు, అలాగే ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులకు ఎంతగానో అవస్థలు ఏర్పడుతున్నాయన్నారు. పోర్టులకు ఐటా స్టేటస్‌ను ప్రభుత్వం పరిశీలించాలని తెలిపారు.

సిఎంకు ఘన స్వాగతం

ఎంవిపి.కాలనీ : విశాఖ జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా వాయుమార్గం ద్వారా మంగళవారం మధ్యాహ్నం నగరానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక నేతలు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. కోస్టల్ బ్యాటరీ వద్ద సిఎంకు స్వాగతం పలికిన వారిలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మహిళా శిశు సంక్షేమం, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ సభ్యులు ఎమ్.శ్రీ భరత్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జిల్లాలోని శాసన సభ్యులు ఉన్నారు. సాయంత్రం ఘన వీడ్కోలు పలికారు.

మాతా శిశు సూపర్ స్పెషాలిటీ సెంటర్ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్‌లో మాతా శిశు సూపర్ స్పెషాలిటీ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ప్రజారోగ్య వేదిక ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో స్త్రీ శిశు ఆరోగ్య సేవలను మెరుగుపరిచే దిశగా కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో పిల్లల, ప్రసూతి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక, ఆర్థిక కేంద్రం కావడంతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజన జనాభాకు కూడా సేవలు అందిస్తున్న ప్రాంతమని గుర్తుచేశారు. ఇక్కడ పిల్లల ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం అవసరమన్నారు. ప్రత్యేక న్యోనటాలజీ విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర విభజన తర్వాత నీలోఫర్ చిన్న పిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తెలంగాణలో ఉండిపోవడం కారణంగా ఆంధ్రా ప్రాంతంలో ఆ స్థాయి ఆసుపత్రి లేదన్నారు.

కావున విశాఖలో రాణి చంద్రమణి దేవి ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ పిల్లల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, తద్వారా రాష్ట్రంలో పిడియాట్రిక్ క్రిటికల్ కేర్ అందించవచ్చుని అన్నారు. దీనికి మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

పటిష్ట ప్రణాళికలతో జిసిసి

(మొదటి పేజీ తరువాయి..)

చంద్రబాబు నాయుడు సమక్షంలో టాటా గ్రూప్ ప్రతినిధులతో అంతర్జాతీయ మార్కెట్‌లోకి కాఫీని తీసుకెళ్లేందుకు ఒప్పందం కుదిరింది.

ఇతర ఉత్పత్తుల గురించి తెలియజేస్తారా ?

పసుపు, మిరప పొడులతో పాటు జీడిపప్పు, గిరిజన ప్రాంతాల్లో దొరికే సహజసిద్ధమైన, నాణ్యమైన తేనె, నేచురల్ డ్రింక్స్ అయినటువంటి నన్నారి సరబత్, ఆరోగ్యానికి దోహదం చేసే త్రిఫల రసాన్ని సరికొత్త బాటిల్స్‌లో అందుబాటులోకి తీసుకొచ్చాం. హెర్బల్ లిక్విడ్ ఫ్లోర్ క్లీనర్, హెర్బల్ లిక్విడ్ డిష్‌వాష్ అందుబాటులో ఉన్నాయి. శరీర సౌందర్య ఉత్పత్తుల్లో అందమైన, నాణ్యమైన టిఎఫ్ఎమ్ 76 శాతం కలిగిన సబ్బులు తయారు చేస్తున్నాం. దీనిలో జాస్మిన్, అలోవెరా, నీమ్ (వేప) టెర్మరిక్ సబ్బులు ఉన్నాయి. 125 గ్రాముల బరువుతో సూపర్ సేవ్ 5 సబ్బులు ప్యాక్ అందుబాటులో ఉంది. దీంతో పాటు సీకాయ్ షాంపు, పౌడర్, కుంకుడుకాయ షాంపు, పౌడర్, ఆమ్లా పౌడర్, హెర్బల్ హెయిర్ ఆయిల్, పెయిన్ రిలీఫ్ ఆయిల్ కూడా ఆకర్షణీయమైన బాటిల్, ప్యాకింగ్‌లో అందుబాటులో ఉన్నాయి. ఆహార ఉత్పత్తులలో రాజ్మా రెడ్, వైట్, బొబ్బర్లు, అలసందలు, ఎండు మిరపకాయలు, చింతపండు పిక్కతో, పిక్క తీసినది, రాగి పౌడర్ అందుబాటు ధర, పరిమాణాలలో ఉన్నాయి.

గిరిజన రైతులకు ఎలాంటి ప్రోత్సాహం అందిస్తున్నారు ?

గిరిజన ఉత్పత్తులు జిసిసి కౌంటర్లతోపాటు ట్రైఫెడ్ (ట్రైబల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) స్టోర్స్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ ఉత్పత్తులను సేకరించి, అమ్మకం చేసి గిరిజన రైతులలో ఒక విధమైన భరోసా కల్పిస్తున్నాం. రాబోయే మూడేళ్లలో పాడేరు, అరకు ప్రాంతాల్లో ఐటిడిఎ సహకారంతో లక్ష ఎకరాల్లో కాఫీ సాగు చేసే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీని ద్వారా గిరిజనుల్లో స్వావలంభన సమకూరుతుంది. వారు పండించే ప్రతి ఉత్పత్తిని జిసిసి ద్వారా కొనుగోలు చేసి మార్కెటింగ్ చేస్తాం. ఆ విధంగా గిరిజన రైతులకు ప్రోత్సాహం, భరోసా అందిస్తాం. అంతర్జాతీయ స్థాయిలో అరకు కాఫీ బ్రాండ్‌ను తీసుకుపోయేందుకు టాటా గ్రూప్‌తో ఒప్పందం చేసుకున్నాం. దేశీయంగా ఉండే రిటైల్ చైన్ మార్కెట్‌లో డీమార్ట్, రిలయన్స్ ఫ్రెష్‌లవారితో సంప్రదింపులు జరిపి ఆయా స్టోర్‌లలో కూడా జిసిసి ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నాం.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రోటరీక్లబ్ గ్రేటర్ విశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జగన్నాధపురంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన లభించింది. న్యూ లిటిల్ మెగాస్టార్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా శిబిరం నిర్వహించారు. స్థానికులకు బిపి,షుగర్, దంత వైద్య పరీక్షలతో పాటు నేచురోపతి వైద్యం పట్ల అవగాహన కల్పించారు. శిబిరంలో సుమారు 200 మంది పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. రోటరీక్లబ్ గ్రేటర్ విశాఖ అధ్యక్షులు చింతా నేతాజీ, కార్యదర్శి పి.భాస్కర్‌నరేంద్ర జగన్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెంటపాటి సత్యనారాయణ, అధ్యక్షులు పి.చంద్రశేఖర్, కార్యదర్శి జొన్నాడ కుమార్, కోశాధికారి నాని తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వి డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ రమేష్, విహెల్త్ కేర్ చీఫ్ మేనేజర్ చిన్నంకృష్ణ, కార్పొరేట్ మేనేజర్ పృథ్వీరాజ్, డాక్టర్ మధుసూదన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

భవన నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ: భవన నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించాలని క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ సభ్యులు జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్‌ను కోరారు. మంగళవారం నిర్వహించిన క్రెడాయ్ ఆరో నెలవారీ సమావేశానికి కేతన్‌గార్గ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ్యుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. క్రెడాయ్ చైర్మన్ ధర్మేందర్, అధ్యక్షుడు అశోక్‌కుమార్, కార్యదర్శి శ్రీను మాట్లాడుతూ భవన నిర్మాణదారుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ రెండు రోజుల్లోనే అర్బిఎస్ అప్లికేషన్లను క్లియర్ చేయడానికి సాఫ్ట్‌వేర్ ఆధారిత విధానాన్ని జివిఎంసిలో ప్రవేశపెడుతున్నట్లు తెలిపారన్నారు

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో గాజువాక
I.A. 614/2025 in I.A. 421/2023 in O.S. 334/2023

మధ్య:
యేనుగధాటి రాధాక్రిష్ణరాజు . . . వాది
అండ్:
రవ్వ రామక్రిష్ణరాజు . . . ప్రతివాది.
టు,
వాది: రవ్వ రామక్రిష్ణరాజు,
తండ్రి (లేటు) అప్పలరాజు, వయస్సు 50సం॥
నివాసము: ఫ్లాట్‌నెం. 304, 3వ అంతస్తు
శుభం-8 అపార్ట్‌మెంట్,
డా॥ బి.ఆర్. అంబేద్కర్, జివియంసి స్కూల్,
వార్డునెం.1 చిట్టివలస గ్రామం,
భీమునిపట్నం మండలం (భీమిలి జోన్),
విశాఖపట్టణం-531162,
సెల్: 9849351128.

పై నెంబరు గల దావా వాదిగారు ప్రతివాది అయిన మీపై మీ వద్ద నుండి బాకీ మొత్తము రాబట్టు నిమిత్తము వేసియున్నారు. కావున సదరు దావా మీ హాజరు నిమిత్తము **తే:23-09-2025దీకి** వాయిదా అయివున్నది. కావున ఆ తేదీన మీరు స్వయంగా గానీ లేదా సరియైన భోగట్టా ఇవ్వబడిన వకీలు ద్వారా గానీ ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

పి.రామరంజన్
యస్.రాజేశ్వరరావు,
అడ్వకేట్స్, గాజువాక
సెల్: 9346084087

BEFORE THE HONOURABLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE: AT VISHAKAPATNAM
IA.No. 617 of 2024 In A.S. No. 254 of 2019

Between:
PatnalaVenkata Ramana and others . . . Appellants
And:
Smt: Saragada Varalakshmi and others . . . Respondents

NOTICE

To,
Respondent No. 8
Bavireddi Padmavathi,
W/o late Bavireddi Pentayya,
age 69 years, residing at
D.No. 53-3-19/3, Dallivariveedhi,
Maddilapalem,
Visakhapatnam -530013.

Please take notice that the above named Appellants have instituted the above Appeal against the decree and Judgment Dt: 19-06-2018 passed in O.S. No. 313 of 2009 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge at Visakhapatnam. You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to **19-09-2025 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Appeal will be heard and determined in your absence basing on the Material available in the court.

(By Court Order)
N.TRIVIKRAMARAO @ VIKRAM
Advocate,Visakhapatnam -03.
Cell:9848415902.

BEFORE THE HONOURABLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE: AT VISHAKAPATNAM
IA.No. 616 of 2024 In A.S. No. 254 of 2019

Between:
PatnalaVenkata Ramana and others . . . Appellants
And:
Smt: Saragada Varalakshmi and others . . . Respondents

NOTICE

To,
Respondent No. 8
Bavireddi Padmavathi,
W/o late Bavireddi Pentayya,
age 69 years, residing at
D.No. 53-3-19/3, Dallivariveedhi,
Maddilapalem,
Visakhapatnam -530013.

Please take notice that the above named Appellants have instituted the above Appeal against the decree and Judgment Dt: 19-06-2018 passed in O.S. No. 313 of 2009 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge at Visakhapatnam. You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to **19-09-2025 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Appeal will be heard and determined in your absence basing on the Material available in the court.

(By Court Order)
N.TRIVIKRAMARAO @ VIKRAM
Advocate,Visakhapatnam -03.
Cell:9848415902.

BEFORE THE HONOURABLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE: AT VISHAKAPATNAM
IA.No. 618 of 2024 In A.S. No. 254 of 2019

Between:
PatnalaVenkata Ramana and others . . . Appellants
And:
Smt: Saragada Varalakshmi and others . . . Respondents

NOTICE

To,
Respondent Nos. 10 to 12
Bavireddi Gayathri, W/o late Bavireddi Govinda Reddy, age 38 years,
residing at Door No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.
B.Shalini, D/o late Bavireddi Govinda Reddy, age 18 years,
residing at Dr. No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.
B.Anith, S/o late Bavireddi Govinda Reddy, age 15 years,
residing at Door No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.

Please take notice that the above named Appellants have instituted the above Appeal against the decree and Judgment Dt: 19-06-2018 passed in O.S. No. 313 of 2009 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge at Visakhapatnam. You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to **19-09-2025 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Appeal will be heard and determined in your absence basing on the Material available in the court.

(By Court Order)
N.TRIVIKRAMARAO @ VIKRAM
Advocate,Visakhapatnam -03.
Cell:9848415902.

BEFORE THE HONOURABLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE: AT VISHAKAPATNAM
IA.No. 620 of 2024 In A.S. No. 254 of 2019

Between:
PatnalaVenkata Ramana and others . . . Appellants
And:
Smt: Saragada Varalakshmi and others . . . Respondents

NOTICE

To,
Respondent Nos. 10 to 12
Bavireddi Gayathri, W/o late Bavireddi Govinda Reddy, age 38 years,
residing at Door No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.
B.Shalini, D/o late Bavireddi Govinda Reddy, age 18 years,
residing at Dr. No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.
B.Anith, S/o late Bavireddi Govinda Reddy, age 15 years,
residing at Door No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.

Please take notice that the above named Appellants have instituted the above Appeal against the decree and Judgment Dt: 19-06-2018 passed in O.S. No. 313 of 2009 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge at Visakhapatnam. You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to **19-09-2025 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Appeal will be heard and determined in your absence basing on the Material available in the court.

(By Court Order)
N.TRIVIKRAMARAO @ VIKRAM
Advocate,Visakhapatnam -03.
Cell:9848415902.

BEFORE THE HONOURABLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE: AT VISHAKAPATNAM
IA.No. 619 of 2024 In A.S. No. 254 of 2019

Between:
PatnalaVenkata Ramana and others . . . Appellants
And:
Smt: Saragada Varalakshmi and others . . . Respondents

NOTICE

To,
Respondent Nos. 10 to 12
Bavireddi Gayathri, W/o late Bavireddi Govinda Reddy, age 38 years,
residing at Door No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.
B.Shalini, D/o late Bavireddi Govinda Reddy, age 18 years,
residing at Dr. No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.
B.Anith, S/o late Bavireddi Govinda Reddy, age 15 years,
residing at Door No. 53-3-19/3,
Dallivariveedhi, Maddilapalem,
Visakhapatnam -530013.

Please take notice that the above named Appellants have instituted the above Appeal against the decree and Judgment Dt: 19-06-2018 passed in O.S. No. 313 of 2009 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge at Visakhapatnam. You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to **19-09-2025 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Appeal will be heard and determined in your absence basing on the Material available in the court.

(By Court Order)
N.TRIVIKRAMARAO @ VIKRAM
Advocate,Visakhapatnam -03.
Cell:9848415902.

నానో యూరియాపై శిక్షణ

నానో యూరియాపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామంలో ఆత్మ పథకం ఆధ్వర్యాన మంగళవారం నానో యూరియాపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయప్రసాద్ మాట్లాడుతూ, గుళికల రూపంలో యూరియా వాడటం వల్ల నేల భూసారం దెబ్బతినడమే కాకుండా ఆవిరై వృథా ఎక్కువగా జరుగుతుందని తెలిపారు. నానో యూరియా వాడకం ద్వారా పంటలకు కావాల్సిన పోషకాలు ఆకుల ద్వారా చేరుతాయని, వృథా మోతాదు తగ్గుతుందని వివరించారు. ఒక ఎకరానికి యూరియా బస్తా వేసే కూలి ఖర్చు రూ.500 అవుతుందని, మూడు గంటల సమయం పడుతుందని, అదే నానో యూరియాను డ్రోన్ ద్వారా 20 నిమిషాల్లో పిచికారీ చేయవచ్చని చెప్పారు. సమయం, కూలీ ఖర్చు ఆదా అవుతాయని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మూడు మండలాల్లో నానో యూరియా ప్రదర్శన క్షేత్రాలను ఆత్మ, జాతీయ ఆహార భద్రతా పథకాల ద్వారా నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. మండల వ్యవసాయాధికారి బి.సంధ్యరత్నప్రభ మాట్లాడుతూ, మండలంలోని బోని, గొట్టిపల్లి, ఆనందపురం గ్రామాల్లో యూరియా రైతులకు అందుబాటులో ఉందని తెలిపారు.

పెద్దిపాలెం గ్రామంలో 'పొలంపిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ, ఎకరా వరి పొలానికి యూరియా 20 కేజీలు, ఫొటాష్ 15 కేజీలు, డిఎపి 1 బస్తా (50 కేజీలు) వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు డి.భాగ్యరేఖ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వరహానదిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండలంలో పెనుగొల్లు బ్రిడ్జిపై నుండి వరహా నదిలో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ విభూషణరావు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం పెనుగోల్లు గ్రామానికి చెందిన పినపాత్రుని శ్రీను (40) ధర్మవరం వైన్ షాప్ వద్ద మద్యం సేవించి పెనుగొల్లు బ్రిజిపై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన వెంటనే నక్కపల్లి అగ్నిమాపకు సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని వెతికి తీసినట్లు చెప్పారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

చంద్రంపాలెం పాఠశాల మైదానాన్ని పరిశీలిస్తున్న గంటా రవితేజ

నిర్మాణాలకు స్థల పరిశీలన

ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -భీమునిపట్నం : అందరి అభిప్రాయాలను తీసుకుని స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో ఖాళీగా ఉన్న రెండెకరాలకుపైగా స్థలంలో ఆదాయం వచ్చే షాపింగ్ కాంప్లెక్, ఆడిటోరియం, ఫంక్షన్ హాల్ వంటి నిర్మాణాలకు పరిశీలించాలని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యాలయ ప్రాంగణంలో మొత్తంగా ఉన్న 3.75 ఎకరాల స్థలంలో ఇప్పటికే ఎకరంన్నర స్థలంలో నిర్మితమై ఉన్న కార్యాలయ భవనం, సమావేశ మందిరం, బుద్ధ విగ్రహం తదితరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహారావు, ఇఒపిఆర్‌డి రమేష్‌నాయుడు, జెడ్పీటిసి గాడు వెంకటప్పడు, నాయకులు చిక్కాల విజయ్‌బాబు, బుద్ధరాజు సత్య నారాయణరాజు తదితరులు పాల్గొన్నారు



తిరుమల శ్రీదేవికి అభినందనలు తెలుపుతున్న అశోక్‌చక్రవర్తి, సింహాచలం

తిరుమల శ్రీదేవికి సత్కారం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పండిట్ నెహ్రూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుమల శ్రీదేవిని సుందరమ్మ రామన్న చెట్టి వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి అశోక్ చక్రవర్తి మంగళవారం పాఠశాలలో సత్కరించి అభినందించారు. ట్రస్ట్ మెంబర్, రిటైర్డ్ హెచ్ఎం చెట్టి సింహాచలం పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరావు, నయీమ్ అన్సారీ, శ్రీనివాసరావు, రమాదేవి, చందు తదితరులు పాల్గొన్నారు

హైస్కూల్ ఆటస్థలం అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-మధురవాడ : విద్యార్థుల పరంగా రాష్ట్రంలోనే అతి పెద్దదైన చంద్రంపాలెం హైస్కూల్‌లో ఆట స్థలం అభివృద్ధికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ స్వయంగా పరిశీలించారు. వర్షమొస్తే హైస్కూల్ ఆట స్థలంలో నీరు నిలిచిపోయి బురదమయమంగా మారడాన్ని ఇటీవల పాఠశాలకు వచ్చిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అసంతృప్తి వ్యక్తంచేస్తూ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో రవితేజ స్వచ్ఛందంగా స్పందించి హైస్కూల్ ఆట స్థలం అభివృద్ధికి చర్యలు చేపట్టారు. ఆట స్థలం ఎత్తు పల్లాల కారణంగా వాన నీరు నిలిచిపోతుందని గుర్తించారు. వర్షం వచ్చినా నీరు నిల్వకుండా గ్రావెల్‌తో చదును చేయిస్తున్నారు. సర్వేయర్‌ను పంపించి హైస్కూల్ మోడల్ ప్లాన్‌ను తయారు చేయిస్తున్నారు. తరగతి గదులకు అవసరమైన ఫ్యాన్లు, ఫర్నిచర్‌ను రవితేజ గతంలో అందజేశారు. భవిష్యత్తులో హైస్కూల్‌ను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రవితేజ తెలిపారు. రూ.3.23 కోట్లతో నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో నెలకొన్న సాంకేతిక సమస్యను త్వరలోనే పరిష్కరించి పనులను ప్రారంభమయ్యేలా చూస్తానని చెప్పారు.

ప్రభుత్వ బాలుర గృహంలో నట శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - ఆరిలోవ : ప్రభుత్వ బాలుర గృహంలోని బాలలకు నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ నట శిక్షణ శిబిరాన్ని ప్రారంభించింది. నవరస థియేటర్ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి పివి.రమణమూర్తి ఆధ్వర్యంలో దీన దయాళ్ పురంలోని ప్రభుత్వ బాలుర గృహం మంగళవారం నట శిక్షణా శిబిరం ప్రారంభమైంది. గృహం పరవేక్షకులు రమణమూర్తి సహాయ సహకారాలతో సహాయ పర్యవేక్షకులు ఒవిఎల్.సత్యనారాయణ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. నవరస అధ్యక్షులు నాగనబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో రంగస్థల సీనియర్ నటి డి.హేమవెంకటేశ్వరి, ఉపాధ్యాయులు, రంగస్థలం నటుడు ఆర్.యశ్వంత్ పాల్గొన్నారు. గడిచిన ఐదేళ్లుగా ప్రభుత్వ బాలుర గృహంలో నట శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నవరస కార్యదర్శి పివిఆర్.మూర్తి తెలిపారు. బాలలు ఎంతో క్రమశిక్షణతో నట శిబిరంలో పాల్గొని చక్కటి ప్రదర్శన ఇచ్చే స్థాయికి సిద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. నట శిక్షణ శిబిరానికి అవకాశం కల్పించిన ప్రభుత్వ బాలుర గృహం అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రెండు వారాలు ఈ శిక్షణ శిబిరంలో 28 మంది బాలురు తర్ఫీదు పొందనున్నారు.

నట శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న నవరస థియేటర్ అసోసియేషన్ సభ్యులు

ముమ్మరంగా ఉడుపులు

79 శాతం పూర్తి

ప్రజాశక్తి -భీమునిపట్నం : గత నెలలో కురిసిన వర్షాలకు స్థానిక వ్యవసాయ డివిజన్ పరిధిలో 79 శాతం ఉడుపులు పూర్తయ్యాయని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.విజయప్రసాద్ మంగళవారం తెలిపారు. డివిజన్ పరిధిలో వరి పంట సాధారణ విస్తీర్ణం 10,388 ఎకరాలకుగాను గత నెల 31వ తేదీ నాటికి 8,230 ఎకరాల్లో (79 శాతం) ఉడుపులు పూర్తయ్యాయని తెలిపారు. ఆనందపురం మండలంలో వరి పంట సాధారణ విస్తీర్ణం 1529 ఎకరాలకు గాను 771 ఎకరాలు, భీమిలి మండలంలో వరి పంట సాధారణ విస్తీర్ణం 1283 ఎకరాలకు గాను 750 ఎకరాల్లో, పద్మనాభం మండలంలో వరి పంట సాధారణ విస్తీర్ణం 7,576 ఎకరాలకు గాను 6,709 ఎకరాల్లో ఉడుపులు పూర్తయ్యాయని వివరించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు ఖరీఫ్ సీజన్ ఉన్నందున వరి, ఇతర పంటలను ఈ పంట ద్వారా నమోదు చేయించు కోవాలని రైతులకు సూచించారు.

రేపు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం 33/11 కెవి సబ్‌స్టేషన్‌లో ఆర్‌డిఎస్ఎస్ పనుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఎఇ మండల అప్పలనాయుడు తెలిపారు. గురువారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మండల హెడ్‌క్వార్టర్ ఫీడర్, పెద్దిపాలెం ఫీడర్, ఆనందపురం ఫీడర్, బోని ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల వేములవలస, ఎల్‌వి.పాలెం, ఆనందపురం, సత్యకల్యాణి అపార్ట్‌మెంట్, బిపి.కల్లాలు, వెల్లంకి, పెద్దిపాలెం, పొడుగుపాలెం, కుసులవాడ జగన్నాథపురం, వెంకటాపురం, చందక తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A431/2025 IN O.S.141/2025

Between:
B.Sivakumar ...**Petitioner/Plaintiff**
And:
B.Satyavathi and 4 Others ...**Respondents/Defendants**

Notice to 5th Respondent
Smt. Thamarapalli Sarojini, W/o.Prasad, D/o. Late Narasimhachari, Hindu, aged about 55 years, residing at D.No.44-37-26/2, Srinivasa Nagar, Akkayyapalem, Visakhapatnam-530 016.

Take Notice that the Application filed by the above is posted for hearing at 10.30 A.M on 26-09-2025 before the above said court and if you want to contest the matter you may do so either in person or by duty instructed pleader and if you fail to show cause the matter will be decided in your absence and expert.

J.S.Sivaprasad, Advocate, D.NO:54-16-38, Flat NO.TF-5,Yechuri Fort, Seethammadhara, Visakhapatnam-530013. PH:9848240447.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A432/2025 IN O.S.141/2025

Between:
B.Sivakumar ...**Petitioner/Plaintiff**
And:
B.Satyavathi and 4 Others ...**Respondents/Defendants**

Notice to 5th Respondent
Smt. Thamarapalli Sarojini, W/o.Prasad, D/o. Late Narasimhachari, Hindu, aged about 55 years, residing at D.No.44-37-26/2, Srinivasa Nagar, Akkayyapalem, Visakhapatnam-530 016.

Take Notice that the Application filed by the above is posted for hearing at 10.30 A.M on 26-09-2025 before the above said court and if you want to contest the matter you may do so either in person or by duty instructed pleader and if you fail to show cause the matter will be decided in your absence and expert.

J.S.Sivaprasad, Advocate, D.NO:54-16-38, Flat NO.TF-5,Yechuri Fort, Seethammadhara, Visakhapatnam-530013. PH:9848240447.

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.1348/2023

Between:
UNION BANK OF INDIA, (e-Andhra Bank) **A.U. Campus Branch,** Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And:
Sri Madabattula Swaroop Kumar & 2 others ...Defendants

SUMMONS

To,
D-1:Sri Madabathula Swaroop Kumar S/o. M. Narayana Rao, Hindu, aged 35 years, R/at D.No.16-887, GVMC Layout, Arilova, Old Dairy Farm, Visakhapatnam-40.
D-2: Smt. Madabathula Pavani, W/o. Madabathula Swaroop Kumar, Hindu, aged 33 years, Rest-do-
D-3: Sri Kaparapu Bhanuprakash, S/o. Kaparapu Papa Rao, Hindu, aged 37 years, R/at D.No.36-65-3, Reddy Kancharapalem, Jashuvanagar, Visakhapatnam-08.

Please take notice that the above O.S.1348/2023 filed by the plaintiff against you for recovery of an amount of **Rs.4,62,500-21ps.** The above matter stands posted to **10-09-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
N. SUVARNA RAJU, Advocate Visakhapatnam, **Cell: 98485 50336.**

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.141/2025

Between:
B.Sivakumar ...**Plaintiff**
And:
B.Satyavathi and 4 Others ...**Defendants**

Notice to 5th Defendant
Smt. Thamarapalli Sarojini, W/o.Prasad, D/o. Late Narasimhachari, Hindu, aged about 55 years, residing at D.No.44-37-26/2, Srinivasa Nagar, Akkayyapalem, Visakhapatnam-530 016.

Where as the above named Plaintiff has instituted a suit against you for the suit claim. You are hereby summoned to appear in the court in person or by a pleaser duly instructed and able to answer all material question relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 26 day of September 2025 (26-09-2025) at 10.30a.m in the forenoon to answer the claim and at the day fixed for your appearance is appointed for the final disposal of the suit you must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to reply in support your defense. Take notice that in default of your appearance on that day and hour before mentioned the suit will be heard and determined in your absence

J.S.Sivaprasad, Advocate, D.NO:54-16-38, Flat NO.TF-5, Yechuri Fort, Seethammadhara, Visakhapatnam-530013. PH:9848240447.

జూ పార్కుకు వచ్చిన కొత్త నేస్తాలు

జూ పార్కుకు కొత్త నేస్తాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల, కాన్పూరు జులాజికల్ పార్కు మధ్య జరిగిన జంతు మార్పిడి విధానం ద్వారా ఇందిరాగాంధీ జులాజికల్ పార్కుకు శుక్రవారం కొన్ని కొత్త నేస్తాలు చేరుకున్నాయి. స్వాంప్ డీర్ (బారసింగ), స్ట్రిప్డ్ హైనా, కామన్ సాండ్ బోవ, రెడ్ క్రౌన్డ్, రూఫ్ టర్టిల్, హాగ్ డీర్, ఖలీజ్ ఫీసెంట్, రోడ్డిషెల్ డక్, రెడ్ సాండ్ బోవను కాన్పూరు జూ పార్కు నుంచి తీసుకొచ్చారు. ఇక్కడ నుంచి అడవి కుక్క, స్ట్రిప్డ్ హైనా, ఇండియన్ గ్రే వోల్స్, లుటినో పారకీట్, నక్షత్ర తాబేలు, గ్రీన్ ఇగ్వానా, బారింగ్ డీర్ జంతువులను కాన్పూరు జూ పార్కుకు ఇచ్చినట్లు జూ క్యూరేటర్ జి.మంగమ్మ తెలిపారు. కొంత జంతువులు జూ సందర్శకులకు కొత్త ఆకర్షణ కలిగిస్తాయని పేర్కొన్నారు. ప్రొటోకాల్ ప్రకారం కొత్తగా తీసుకొచ్చిన జంతువులను క్వారంటైన్‌లో ఉంచిన అనంతరం సందర్శనార్థం సంబంధిత ఎన్‌క్లోజర్లలో విడుదల చేయనున్నట్లు తెలిపారు.

జియ్యాని శ్రీధర్‌ను సత్కరిస్తున్న హెల్తీ వాకర్స్ సభ్యులు

ఘనంగా జియ్యాని శ్రీధర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జన్మదిన వేడుకలను 52వ వార్డు పరిధి మర్రిపాలెం ఉడా లే-అవుట్ గ్రీన్ బెల్ట్‌లో హెల్తీ వాకర్స్ సభ్యుల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. హెల్తీ వాకర్స్ సభ్యులు కేకు కట్ చేశారు. శ్రీధర్‌ను సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెల్తీ వాకర్స్ సభ్యులు, స్త్రీ శక్తి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్, ఎసిపి మధుసూదన్ బాబు ఆదేశాల మేరకు జోన్ 3లో అనధికారిక నిర్మాణాల తొలగింపు చేపట్టారు. అనధికార నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించి సెంట్రింగ్ తీసివేసి, స్లాబ్‌లను, గోడలను పాక్షికంగా తొలగించారు. జివిఎంసి 24, 25, 20, 15, వార్డుల్లో అనధికారికంగా నిర్మించిన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చినట్లు టిపిఒ ప్రమీల తెలిపారు. జివిఎంసి అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిబిఒ సాయిరాం, సూరిబాబు పాల్గొన్నారు.

అవంతిలో ముగిసిన వర్క్ షాప్

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "ప్రాంప్ట్ ఇంజినీరింగ్"పై బిటెక్ తృతీయ ఏడాది విద్యార్థులకు జరిగిన వర్క్ షాప్ మంగళవారంతో ముగిసింది. ఈ వర్క్‌షాప్ ట్రైనర్, బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియాకు చెందిన దాసరి ఓబులయ్య మాట్లాడుతూ, విద్యార్థుల్లోని సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్ పి.శ్రీలక్ష్మి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, డేటా సైన్స్ విభాగాధిపతి యు.సంగీత మిశ్రా ఈ వర్క్ షాప్‌నకు కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

వర్క్ షాప్‌లో అధ్యాపకులు, విద్యార్థులు

రోడ్డుపై భారీ వాహనాలు

భయాందోళనలో అపార్ట్‌మెంట్ వాసులు

రోడ్డుపైనే వాహనం నిలిపి క్రేన్‌తో చేపట్టిన లోడింగ్, అన్‌లోడింగ్ పనులు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆటోనగర్ డి బ్లాక్‌లో భారీ వాహనాల నిలుపుదల చేస్తున్నారు. దీంతో తోకాడలో ఉన్న ఐదు అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న ప్రజలు భయాందోళనతో జీవిస్తున్నారు. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. వాస్తవానికి అపార్ట్‌మెంట్లకు ఎదురుగా ఉన్న కంపెనీ యజమాని గొడౌన్‌కు లీజుకు ఇచ్చారు. దీంతో భారీ వాహనాలు తరచూ వస్తున్నాయి. రోడ్డుపైనే ఇనుప సామాగ్రి లోడింగ్ అన్‌లోడింగ్ చేయడం వల్ల ఆ రహదారిలో ప్రయాణించే ఆటోలు, స్కూలు బస్సులు గంటల తరబడి నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. రోడ్డు మొత్తం ఈ భారీ వాహనాలు ఆక్రమించడం వల్ల రాకపోకలకు వీలు లేకుండా పోతుంది. దీనిపై గతంలో ఐలా కమిషనర్ వచ్చి సందర్శించారు. భారీ వాహనాల రాకపోకలు చేయరాదని హెచ్చరిక జారీచేసినప్పటికీ గిడ్డంగి యజమాని రాజు బేఖాతరు చేస్తున్నారు. చిన్నపిల్లలు, పెద్దలు ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తారు. క్రేన్ సాయంతో భారీ వాహనంలో నుంచి ఇనప సామాగ్రి తీస్తున్న సమయంలో ఏదైనా రోడ్డు మీద పడితే ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. బయట అన్‌లోడింగ్ చేసి చిన్న వాహనాల ద్వారా కంపెనీ లోపలకు తీసుకురావచ్చు. కానీ బయట డబ్బులు చెల్లించాల్సి వస్తుందని, ప్రజల ప్రాణాలను లెక్క లేకుండా భారీ వాహనాలను తీసుకొస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానిక అపార్ట్‌మెంట్ వాసులు ఆందోళన చేస్తున్నారు. దీనిపై ఐలా కమిషనర్ కిశోర్‌ను సంప్రదించే ప్రయత్నం చేయగా అందుబాటులో లేరు. ఐలా కమిషనర్ ఆఫీసు ఇన్‌ఛార్జి నాయుడును వివరణ కోరగా భారీ వాహనాలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో కూడా వారికి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్ రోడ్డులో భారీ వాహనాలు నిషేధించాలి

తోకాడ సమైక్య, సిరి, శ్రీసాయి, గ్రీన్‌లైఫ్ అపార్ట్‌మెంట్ల రోడ్డులో భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని కమిటీ నాయకులు ఎం.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. రోడ్డుపై ఉన్న భారీ వాహనం తరలించాలని కోరుతూ ఆటోనగర్ డి బ్లాక్ వద్ద మంగళవారం ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. ఐదు అపార్ట్‌మెంట్లలో 500 మంది నివసిస్తున్నారని, పెద్దలు, చిన్న పిల్లలు ఈ రోడ్డులో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఈ భారీ వాహనాల వల్ల ప్రాణ నష్టం జరిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై గతంలో ఐలా కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని, వాటిని నిషేధిస్తున్నట్లు ఐలా కమిషనర్ చెప్పారని తెలిపారు. అయినా వాహనాలు వస్తున్నాయని చెప్పారు. గృహాలు ఉన్నచోటకు భారీ వాహనాలు నేరుగా రాకూడదని నిబంధన ఉన్నప్పటికీ ఈ గొడౌన్ యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. బయట అన్‌లోడింగ్ చేసుకుని చిన్న వాహనాలతో గొడౌన్‌లోకి తీసుకెళ్లి అన్‌లోడింగ్ చేయాలి తప్ప, ఈ విధంగా రోడ్డుపై చేయరాదని తెలిపారు. దీనిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అపార్ట్‌మెంట్ వాసులందరూ కలిసి భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో అపార్ట్‌మెంట్లకు చెందిన తాతారావు, నారాయణరావు, బందోపాధ్యాయ పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న ఎం.వెంకటేశ్వరరావు, తాతారావు తదితరులు

రిజిస్ట్రేషన్‌తో పట్టాల పంపిణీ

పట్టాల పంపిణీలో మాట్లాడుతున్న గణబాబు

ప్రజాశక్తి-గోపాలపట్నం : విశాఖలో జిఒ 296 కింద పేద ప్రజలకు రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టాలను పంపిణీ చేస్తామని స్థానిక ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. గోపాలపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు ప్రభుత్వ స్థలంలో ఇళ్లు కట్టుకొని నివసించిన వారికి రెండేళ్ల తరువాత పూర్తిగా సంక్రమించే విధంగా రిజిస్ట్రేషన్ అయ్యేలా విశాఖలో 296 జిఒ కింద 16 వేల మందికి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పుడు స్పెషల్ జిఒ30ని తీసుకొచ్చి ఒక కన్వీన్స్‌తో కూడిన పట్టాను ప్రభుత్వం తరుపున అందిస్తున్నట్లు చెప్పారు. కేవలం రూ.500 యూజర్ ఛార్జిలు, రూ.10 స్టాంప్‌పేపర్‌కు ఆయ్యే ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని గోపాలపట్నం తహశీల్దార్ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఇందిరానగర్ గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. గోపాలపట్నం తహశీల్దార్ కార్యాలయం పరిధిలో ఇంకా నాలుగువేలుకు పైగా పట్టాలు పొందినవారికి వెరిఫికేషన్ పూర్తి ఆయిందని, వీరందరికీ ప్రతి రోజూ ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, డిఐజి సబ్ రిజిస్టార్ బాలకృష్ణ, సబ్‌రిజిస్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనకు 30 ఏళ్లు

ప్రజాశక్తి-గోపాలపట్నం : తెలుగుదేశంపార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన పగ్గాలు చేపట్టి 30 ఏళ్లు అయిందని విశాఖ పశ్చిమనియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు పాలనాకాలంలోనే తాను జెడ్‌పిటిసిగా తొలిసారి ఎన్నికైనట్లు గుర్తుచేసుకున్నారు. 4 సార్లు తాను ఎమ్మెల్యేగా ఎన్నికై చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమల్లో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, తెలుగుదేశం నాయకులు మూర్తియాదవ్, నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, శరగడం అరుణకుమార్ పాల్గొన్నారు.

జిమ్‌సర్‌లో పోషకాహార వారోత్సవాలు

ప్రజాశక్తి -మధురవాడ : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ఆసుపత్రి పోషకాహార విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రాధాన్యతను నిపుణులు వివరించారు. ఆసుపత్రి ఆవరణలో ప్రజలకు, గీతం ఉద్యోగస్తులకు పోషకాహార పరీక్షలను నిర్వహించారు. పోషకాహార నిపుణులు పి.మానస లక్ష్మి, ఎమ్.తేజస్వి ఆరోగ్యకరమైన ఆహర అలవాట్లపై అవగాహన కల్పించారు. బాలలలో, మహిళలలో పోషకాహార లోపాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. విద్యార్థులకు పోషకాహారంపై పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించారు. 7వ తేదీ వరకు జరిగే వారోత్సవాలలో భాగంగా పోషకాహార వంటల తయారీ పోటీలను నిర్వహించనున్నారు.

ఉచిత విద్యుత్‌పై నాయీబ్రాహ్మణుల హర్షం

ప్రజాశక్తి- వేపగుంట : కూటమి ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్తుపై హర్షం వ్యక్తం చేస్తూ గోపాల్పట్నం నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు హర్షం వ్యక్తంచేశారు. స్థానిక ఎమ్మెల్యే పిజివిఆర్.నాయుడు (గణబాబు), సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వీరాంజనేయస్వామి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి కొండయ్య యాదవ్, మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య సమక్షంలో పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి నాయీ బ్రాహ్మణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, నాయీ బ్రాహ్మణుల షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు మాత్రమే కాక ఎండోమెంట్ దేవాలయాల్లో పాలకమండలిలో చేరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాడి రత్నాకర్, మౌర్య, దాడి వెంకట రమేష్, నరవ పైడిరాజు, మూర్తియాదవ్, పెదపూడి త్రినాథ్, కొడమంచిలి రాజు, జొన్నాడ శ్రీను, పెదపూడి రాజు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న నిత్యాన్నప్రసాదానికి విరాళం

ప్రజాశక్తి- వేపగుంట : శ్రీ వరలక్ష్మీ నరసింహస్వామి నిత్యాన్నప్రసాదానికి విజయనగరం జిల్లా, భోగపురం మండలం, ముడసాలపేట గ్రామానికి చెందిన చెల్లిబోయిన నరసింగరావు దంపతులు రూ.1 లక్ష విరాళంగా ఆలయ కార్యనిర్వహణాధికారికి అందజేశారు. దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. ఆలయ పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆందోళన

అడ్డురోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరుతూ ఆటో కార్మికులు మంగళవారం మెరుపు సమ్మె చేపట్టారు. పాయకరావుపేట, యలమంచిలి, నర్సీపట్నం రైల్వేస్టేషన్, పెదతీనార్ల, రేవుపోలవరం ఆటో స్టాండ్‌లకు చెందిన ఆటో కార్మికులు మంగళవారం ఉదయం అడ్డురోడ్డు జంక్షన్లో తమ ఆటోను నిలుపుదల చేసి నిరసన తెలియజేశారు. ఉచితబస్సు పథకానికి తాము వ్యతిరేకం కాదని, అయితే దీని వల్ల తమ ఆటోలలో ఎక్కే ప్యాసింజర్ల శాతం పడిపోయిందని, కుటుంబపోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి కుటుంబాలను ఆదుకోవాలని, లేకపోతే రోజుకో కార్మికుడు ఆత్మహత్యలకు గురయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఫ్లైఓవర్ నుండి ఆదర్శ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్డురోడ్డు ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

భిక్షాటన

కోటవురట్ల : ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోవడంతో మంగళవారం ఉదయం మండల కేంద్రంలో భిక్షటన కార్యక్రమం చేపట్టారు. తాము ఎలా బతికేది అంటూ నినాదాలు చేశారు. రోజుకి రూ.200 కూడా రావడం లేదని, కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆటో సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాస్తారోకో

రాంబిల్లి : సిఐటియు ఆధ్వర్యంలో శ్రీవిజయ దుర్గ ఆటో కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దిమిలి, రాంబిల్లి ఆటో కార్మికులు మంగళవారం ఉదయం 10 గంటల నుండి, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 100 ఆటోలు నిలుపుదల చేసి ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. రాంబిల్లి సెంటర్ నుండి తహశీల్దారు ఆఫీస్ వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేవుడు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా 5 లక్షల మంది ఆటో కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె పైడిరాజు, వై చంటి, పి పెంటయ్య, డి అప్పారావు, దిమిలి స్టాండ్ అధ్యక్షులు, సిహెచ్ లచ్చబాబు, ఎ నాయుడు, శ్రీను పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో రాస్తారోకో చేస్తున్న దృశ్యం

ధర్నా

గాజువాక : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో 86 స్టాండుల ఆటో కార్మికులు పాత గాజువాక జంక్షన్లో మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, రాంబాబు, 86 స్టాండుల అధ్యక్షులు జినాయుడు మాట్లాడుతూ, ఈ నెల 19వ తేదీన చేపట్టే చలో విజయవాడలో ఆటో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి.శ్రీనివాస్, సతీష్, నరేష్, డి.రమణ, బంగారునాయుడు, రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.

పాత గాజువాక జంక్షన్‌లో ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శాంతి, సత్యవతి, కోశాధికారి పార్వతి

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లిలో జరిగిన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనకాపల్లి జిల్లా ఏడవ మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా కె.శాంతి, ప్రధాన కార్యదర్శిగా వి.సత్యవతి, కోశాధికారిగా ఈ పార్వతి, కార్యదర్శులుగా కె రామలక్ష్మి, ఎం సూర్య కళ, ఉపాధ్యక్షులుగా కె లక్ష్మి, రాజ్యలక్ష్మి, అరుణ, కార్యవర్గ సభ్యులుగా ఇందిరా, సిహెచ్ వరలక్ష్మి, ఎల్ల లక్ష్మి కుమారి, వరలక్ష్మి, నాగమణి, మంగ లక్ష్మి, మంగదేవి, వరలక్ష్మి, మంగ వేణి, సోమేశ్వరి, అరుణ, రమణమ్మ, కామాక్షి, ఇందిరా తదితరులు ఎన్నికయ్యారు. భవిష్యత్తులో ఆశ వర్కర్లకు కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత కోసం, పని భారాలకు వ్యతిరేకంగా పనిచేయాలని కమిటీ నిర్ణయించింది.

4న వికలాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : వికలాంగ విద్యార్థుల సాధికారత కోసం మాడుగుల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈనెల 4న నియోజకవర్గ స్థాయి వైద్య నిర్ధారణ శిబిరం, ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ఎంఇఒ ఉమా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరానికి 18 సంవత్సరాలలోపు వయస్సు గల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వికలాంగ విద్యార్థులు హాజరై ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో బ్యాటరీ ట్రైసైకిళ్ళు, వీల్ చైర్లు, సిపి చైర్లు, కాలిపర్స్, వినికిడి లోపం గల విద్యార్థులకు హియరింగ్ ఎయిడ్స్, దృష్టిలోపం గల వారికి బ్రెయిలీ కిట్లు, మేధో వైకల్యం ఉన్న వారికి అవసరమైన ఉపకరణాలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సదరు వైద్య సర్టిఫికెట్, యూడి ఐడి కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకురావాలని సూచించారు.

సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లో కాస్ట్, నో కాస్ట్ సైన్స్ ప్రయోగాలపై వర్క్‌షాప్

ప్రజాశక్తి-కె.కోటపాడు : లో కాస్ట్, నో కాస్ట్ పద్ధతిలో భౌతిక, రసాయనిక శాస్త్రాలను విద్యార్థులకు బోధించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులురెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల్లోని సైన్స్ ఉపాధ్యాయులకు లో కాస్ట్, నో కాస్ట్ ద్వారా సైన్స్ ప్రయోగాలపై మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో గాలి పీడనం, గాలిమర పని చేసే విధానం, న్యూటన్ మూడవ నియమం పనిచేసే విధానం, అభి కేంద్ర బలం తదితర విషయాలతో పాటు రసాయన శాస్త్రంలో నాలుగు రకాల రసాయన చర్యలు తదితర ప్రయోగాలపై విద్యార్థులకు లో కాస్ట్ నో కాస్ట్ మెటీరియల్‌తో టిఎల్ఎం తయారు చేసి విద్యార్థులకు ఎలా బోధించాలో తెలియజేశారు. జాతీయ అవార్డు గ్రహీత, సైన్స్ అండ్ టెక్నాలజీ సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాయపాటి శివ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బి.ఉమామహేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశాలు ఉన్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల పరిపాలన అధికారి డివి.లక్ష్మీనారాయణ ఆదేశించారు. దేవరాపల్లి ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉన్నాయో లేదో చూశారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పూజ్య మేఘన, డాక్టర్ వనజ, విపివి త్రినాథ్ ఉన్నారు.

వీల్‌చైర్ పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని చింతలపాలెం గ్రామంలో వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మలశాల భరత్ కుమార్ ఆర్థిక సహాయంతో వికలాంగుడు పెదకాపుకు వీల్‌చైర్‌ను మంగళవారం అందజేశారు. వికలాంగుల సంఘం నాయకులు షేక్ రెహమాన్ జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలశాల కిషోర్, గ్రామ సర్పంచ్ కొట్టే రాము, కొన నాగేశ్వరరావు, షేక్ బాబురావు, షేక్ శ్రీను, సియాద్రి రాజు పాల్గొన్నారు.

ఐక్య పోరాటంతోనే సమస్యల పరిష్కారం

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కశింకోట : ఆశా వర్కర్లు ఐక్య పోరాటం చేయడం ద్వారానే కొన్ని సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందని సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు అన్నారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఆశా వర్కర్ల సమావేశం మంగళవారం కశింకోటలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆశాల పోరాటాల ఫలితంగా రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.లక్ష 50 వేలు, ఉద్యోగ విరమణ వయోపరిమితి 62 ఏళ్లు, 180 రోజులు ప్రసూతి సెలవులు వంటివి సాధించుకున్నట్లు చెప్పారు. ఇంకా చాలా సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి ఐక్య పోరాటాలు చేయాల్సి ఉందని చెప్పారు. గర్భిణులను గ్రామాల నుండి పిహెచ్‌సికి, ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చేందుకు ఆశా వర్కర్లకు ప్రభుత్వం టిఎ, డిఎలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పార్వతి, లక్ష్మి, శ్రీదేవి, వెంకటలక్ష్మి, రూప్సీ, హైమా, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మ్యాథ్స్ టీచర్ పోస్టు భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పిజిటి (మ్యాథ్స్) పోస్టు ఖాళీగా ఉందని, దీని భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ఎస్ఓ సిహెచ్ భువనమాధురి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెలకు 60 గంటలపాటు బోధన చేయవలసి ఉంటుందని, దీనికి గాను ప్రభుత్వం నుంచి రూ.12 వేల వేతనం అందజేయబడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెస్సీ, బిఎడ్ (మ్యాథ్స్) విద్యార్హతలు ఉన్న అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో నేరుగా పాఠశాలకు హాజరు కావాలని కోరారు.

సోమలింగేశ్వరస్వామి ఆలయంలో కూలిన ప్రహరీ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని బంగారమ్మ పాలెం పంచాయితీ పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రం లింగాల తిరుగుడు సోమలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రహరీ గోడ కూలిపోయింది. అయితే భక్తులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని సర్పంచ్ దాడి లావణ్య కన్నం నాయుడు తెలిపారు. మిగిలి ఉన్న ప్రహరీ గోడ కూడా ప్రమాదకరంగా ఉందని, దీనిపై తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న ఎంపిహెచ్ఇఒ బుల్లిబాబు

ప్రజాశక్తి-కోటవురట్ల : ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని ఎంపీహెచ్ఇఒ బుల్లిబాబు అన్నారు. ఆశా డే సందర్భంగా మండల సమావేశ మందిరంలో మంగళవారం ఆశా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖర్చు తక్కువతో పోషక విలువలు ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో పలువురు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

నగదు రూపంలోనే పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-మునగపాక : అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో భూములు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం నగదు రూపంలోనే చెల్లించాలని నిర్వాసితుల సంఘం నాయకులు ఎస్ బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వాసితులతో నిరసన తెలియజేసి అనంతరం తహశీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా నిర్వాసితులతో సమావేశాలు నిర్వహించగా, నిర్వాసితులంతా ముక్తకంఠంతో టీడీఆర్‌లు వద్దు.. నగదు చెల్లించాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ వివిఎంఆర్‌డిఏ రంగంలోకి దిగి నిర్వాసితులు వారంలోగా టీడీఆర్‌లపై అభ్యంతరాలు తెలియజేయాలని ప్రకటన ఇవ్వడమంటే నిర్వాసితుల అభిప్రాయాన్ని అపహాస్యం చేయడమే అవుతుందన్నారు. నిర్వాసితులను భయపెట్టి, బెదిరించి డిడిఆర్‌లు తీసుకునేందుకు చేసే ప్రయత్నాలు విరమించుకోవాలని హితవుపలికారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, సర్వం కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని, ఆర్ అండ్ బిలో చిరు వ్యాపారులకు కూడా పరిహారం ఇవ్వాలని, గజానికి రూ.25 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్వాసితులు ఆదారి శ్రీనివాస్‌నాయుడు, సూరిబాబు, సన్యాసిరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న బ్రహ్మాజీ తదితరులు

ఎసిటి చైర్మన్ వెంకటరావుకు పురస్కారం అందిస్తున్న దృశ్యం

ఎసిటి ఉత్తమ సేవలకు విశిష్ట పురస్కారం

ప్రజాశక్తి-విశాఖపట్నం : అమ్మ చారిటబుల్ ట్రస్టు (ఎసిటి) అందిస్తున్న ఉత్తమ సేవలకుగాను ఆ ట్రస్టుకు విశిష్ట సేవా పురస్కారం లభించింది. ఉమ్మడి విశాఖ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే 2024-25 సంవత్సరంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహణలో అనకాపల్లి జిల్లాలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవా పురస్కారాన్ని ట్రస్ట్ ఎ.కృష్ణ కుమార్, హాస్పిటల్ జిఎం రాధాకృష్ణన్ చేతుల మీదుగా ఎసిటి చైర్మన్ గొంప వెంకటరావుకు అందజేశారు. రానున్న కాలంలో తమ ట్రస్టు సేవలను మరింత విస్తరిస్తామని వెంకటరావు చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు సింగంపల్లి రామారావు, రెడ్డి శేషగిరిరావు, లెక్కల సత్యనారాయణ, మీసాల కొండబాబు, క్యాంప్ మేనేజర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాల వాకర్స్ క్లబ్‌కు ప్రశంస

అనకాపల్లి : అనకాపల్లి మండలం తుమ్మపాల వాకర్స్ క్లబ్ ద్వారా శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ సంవత్సరం మూడు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల విశాఖపట్నం నాయుడు తోట శంకర్ ఫౌండేషన్ హెడ్ ఆఫీస్‌లో మంగళవారం క్లబ్ అధ్యక్షులు ఎరుబండి సత్యనారాయణకు చిరు సత్కారం చేసి ప్రశంసా పత్రం అందజేసారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆత్మకూరి కృష్ణ కుమార్ సూచించినట్లు తెలిపారు.

బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామానికి చెందిన శయ్యపురెడ్డి రాజా (43) ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుకు గురై మృతి చెందారు. వడ్డాది గ్రామానికి చెందిన రాజా కొత్తవలస అగ్రికల్చర్ డిపార్మెంట్లో పనిచేస్తున్నారు. తరచూ వడ్డాది నుండి కొత్తవలసకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్నాడు. మంగళవారం చోడవరం నుండి విశాఖపట్నం వెళ్లే బస్సు ఎక్కిన రాజాకు మార్గమధ్యలో గుండె పోటుకు గురయ్యాడు. డ్రైవర్, కండక్టర్ ఆయనకు సిపిఆర్ చేసినా ఫలితం లేకపోయింది. రాజా మరణించడంతో వడ్డాదిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పులి కాలువ మూసివేతపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : సుమారు 600 కుటుంబాలకు జీవనోపాధిగా నిలిచే అనకాపల్లి సౌత్-2లో వున్న పులికాలువ వయా చెర్లోపల్లి కాలువను అక్రమంగా గొట్టాలు వేసి మూసివేస్తున్నారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రైతులు జీవితాలతో ఆటలాడుకునే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని పులి కాలువ డైరెక్టర్ సూరిశెట్టి ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అనకాపల్లి ఇరిగేషన్ ఆఫీసర్ రూపాదేవికి మంగళవారం ఫిర్యాదు చేశారు. పులి కాలువ ద్వారా వచ్చే నీరు సుమారు 600 ఎకరాల్లో పంటలకు ఆధారమని పేర్కొన్నారు. కొందరు దౌర్జన్యంగా కాలువ గుండా గొట్టాలు వేసి మట్టితో కాలువను పూర్తిగా కప్పివేస్తున్నారని, ఇలా అయితే రైతులు నీరు లేకుండా పంటలు ఎలా పండిస్తారని ప్రశ్నించారు. అసలు ఆవఖండం లోతట్టు ప్రాంతంలో రోడ్లు వేయడం వల్ల పెద్ద వర్షాలకు తోటాడ రెగ్యులర్ యార్డు గేట్లు మూసివేస్తే అనకాపల్లి పట్టణంలోకి నీరు వచ్చి మునిగిపోయే ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. దీనిపై కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూరిశెట్టి రమణ అప్పారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో డ్యూటీ చేసిన ఉపాధ్యాయులకు, పదవ తరగతి స్పాట్ వేల్యూషన్‌కు చెల్లించవలసిన రెమ్యూనరేషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి యేశపోగు సుధాకర్రావు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

చోడవరంలో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి అమర్‌నాథ్ తదితరులు

రామకృష్ణాపురంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు, మొల్లి అప్పారావు

ప్రజాశక్తి-విలేకర్ల యంత్రాంగం

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం చోడవరం కొత్తూరు జంక్షన్‌లో ఆయన విగ్రహానికి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్‌పిటిసి మారిశెట్టి విజయ శ్రీకాంత్, ఎంపిపి గాడి కాసులమ్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు. మునగపాక మండల కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాదు, జెడ్‌పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ నివాళులర్పించారు. పరవాడ మండల కేంద్రంలోని సంతబయలు వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు శ్రద్ధాంజలి ఘటించారు. అనకాపల్లి గవరపాలెం అగ్గిమర్రి చెట్టు వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు బొడ్డేడ శివ, దాడి నారాయణరావు నివాళులర్పించారు. బుచ్చయ్యపేట మండలంలోని బుచ్చయ్యపేట, దిబ్బిడి, రాజాం, ఆర్.భీమవరం గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు వైసిపి నాయకులు కొలిమల్ల అచ్చంనాయుడు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ సీనియర్ నాయకులు గండి రవికుమార్ వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. కె.కోటపాడు మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో జరిగిన రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల అనురాధ పాల్గొన్నారు. కోటవురట్ల మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు నివాళులర్పించారు. మాకవరపాలెం మండలం తామరం, రామన్నపాలెం, కొండల అగ్రహారం గ్రామాలలో వైసిపి కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు. దేవరాపల్లి మండలం మామిడిపల్లి గ్రామంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జెడ్‌పిటిసి కర్రి సత్యం నివాళులర్పించారు. నక్కపల్లిలో కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలోనూ, అలాగే ఉపమాకలో వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్న సమారాధన నిర్వహించారు. చీడికాడ మండల కేంద్రంలో ఎంపిపి జయమ్మ, పార్టీ మండల కన్వీనర్ రాజబాబు గ్రామ పార్టీ అధ్యక్షులు మహేష్ చావిడి వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు మిఠాయిలు పంచారు నాతవరంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు వైసిపి మండల అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు, జడ్పిటిసి కాపారపు అప్పలనర్స, సర్పంచ్ గొలగాని రాణి, పైల పోతురాజు, గొర్లె వరహాలబాబు,సుర్ల అచ్చియ్యనాయుడు, మిరపల వెంకటరమణ, పోలుపర్తి రాధ, రుత్తల నాగేశ్వరావు, చెక్కా జోగురాజు,యూత్ నాయకులు చిటికెల రామకృష్ణ నివాళులర్పించారు. గొలుగొండ మండలం ఏఎల్.పురంలో సర్పంచ్, వైసిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపిటిసిలు చింతల బుల్లిప్రసాద్, మామిడి కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిటికెల వివేకానందనాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు మురళీకృష్ణ, కుండల పెదబాబులు, సుర్ల అవినాష్, నాయుడు, కాళ్ల శ్రీదేవి పాల్గొన్నారు. సీహెచ్.నాగాపురంలో సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు, కృష్ణదేవిపేట సర్పంచ్ పందిరి సత్యనారాయుడు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఎం.వరహాలు, పి.గిరిబాబు తదితరులు వైఎస్ఆర్‌కు నివాళులర్పించారు. భీమునిపట్నం మండలం టి.నగరపాలెంలో వైఎస్ఆర్ విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాడు శ్రీను, పొట్నూరు చంద్ర శేఖర్, చెల్లూరి నగేష్‌బాబు పాల్గొన్నారు. జివిఎంసి మూడో వార్డు పరిధిలో పాత బస్టాండ్, చిన్న బజారు జంక్షన్, తోట వీధి ప్రాంతాల్లో విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అల్లిపిల్లి నరసింగరావు, కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు. మధురవాడ చంద్రంపాలెం బాపూజీ కళా మందిరంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. పిళ్లా సూరిబాబు, పోతిన శ్రీనివాసరావు, పోతిన పైడిరాజు పాల్గొన్నారు. ఉత్తర నియోజకవర్గంలో 55వ వార్డు పరిధి ధర్మానగర్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె రాజు, కటుమూరి సతీష్, కెవిఎన్ శశికళ పాల్గొన్నారు. సీతంపేట జంక్షన్‌లో భవన నిర్మాణ కార్మికులకు 25వార్డు సీనియర్ నాయకులు బోగవల్లి గోవింద్ అల్పాహారం, చీరలు పంపిణీచేశారు. కె.అనిల్‌కుమార్‌రాజు, మువ్వల పోలారావు, అంబటి శైలేష్ పాల్గొన్నారు. పద్మనాభం మండలంలోని పద్మనాభం మద్ది అనంతరం జంక్షన్లలో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపిపి కె.రాంబాబు, జెడ్‌పిటిసి ఎస్.గిరిబాబు, జివికె.వర్మ పాల్గొన్నారు. పెందుర్తి జంక్షన్‌లోని విగ్రహానికి మాజీ కార్పొరేటర్ శరగడం చిన అప్పలనాయుడు పూలమాలవేసి నివాళు లర్పించారు. సాంబ, గొరబల్లి శీను అప్పారావు పాల్గొన్నారు. 97వ వార్డు పరిధి సుజాతనగర్‌లో మెంటి మహేష్, డిఎన్.మూర్తి, రామబాబు ఆధ్వర్యాన నివాళు లర్పించారు. 94వ వార్డు పరిధి వేపగుంటలో తామర్ల నర్సింగరావు ఆధ్వర్యాన వర్ధంతి నిర్వహించారు. సూరిబాబు, బల్ల రాంబాబు, సురేష్ పాల్గొన్నారు. జివిఎంసి 13వ వార్డు వైసిపి అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో కేంద్రకారాగారం ఎదురుగా ఉన్న రామకృష్ణాపురంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కెకె.రాజు, మొల్లి అప్పారావు పాల్గొన్నారు. ఆరిలోవ కాలనీ చివరి బస్టాపు వద్ద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కె.శిరీష, బోని శివరామకృష్ణ, అల్లంపల్లి రాజబాబు పాల్గొన్నారు. 10వ వార్డులో వైఎస్ఆర్ విగ్రహానికి పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. కెఆర్.పాత్రుడు, బొండా శ్రీనివాస్, వైదా నారాయణరావు పాల్గొన్నారు. జివిఎంసి 29, 30, 35వ వార్డుల్లో వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. విశాఖ దక్షిణం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొన్నారు. పేదలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. వైసిపి జిల్లా కార్యాలయంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బీచ్ రోడ్డులో వైఎస్ఆర్ విగ్రహం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యాన

మాడుగులలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పడాల కొండ ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ ఆవరణలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యేసు రాజు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన అనకాపల్లిలోని పూడిమడక రోడ్డులో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు బొంతు రమణ, కాళ్ల సత్యనారాయణ పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.

అందని యూనిఫారం, పుస్తకాలు

దిబ్బిడి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఎదురు చూపులు

దిబ్బిడి మండల పరిషత్తు పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : విద్యా శాఖ మంత్రి లోకేష్‌గారూ.. యూనిఫారం, పుస్తకాలు పంపిణీ చేయాలని బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వేడుకుంటున్నారు. ఈ పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు 58 మంది విద్యార్థులు చదవుతున్నారు. నలుగురు ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పూర్తిస్థాయిలో సరఫరా కాకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. 58 మంది విద్యార్థులకుగాను 35 మందికి పాఠ్య పుస్తకాలు అందజేయగా, మిగిలిన 23 మందికి అందలేదు. 33 మంది విద్యార్థులకు యూనిఫామ్ అందగా, మిగతా 25 మందికి అందలేదు.

పురాతనమైన దిబ్బిడి ప్రాథమిక పాఠశాలలో గతంలో 250 మంది విద్యార్థుల వరకు చదువుకునేవారు. గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల విలీనం ప్రక్రియలో 3, 4, 5 తరగతుల విద్యార్థులను జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కలిపేశారు. దీంతో 1, 2 తరగతుల విద్యార్థులు 13 మంది మాత్రమే మిగిలారు. ఈ విలీన ప్రక్రియపై గ్రామస్తులు ఆందోళన చేపట్టారు కూడా. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలో కలపడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం 58 మంది ఉన్న ఈ పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పనలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించి యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను అందజేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

యూరియా షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని పలు యూరియా షాపుల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి రంగాచారి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతు సేవా కేంద్రాలు, పిఎసిఎస్‌లు, డీలర్ షాపుల ద్వారా యూరియా 483.71 మెట్రిక్ టన్నులు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు వేసిన పంటలకు కావలసిన యూరియా 439 మెట్రిక్ టన్నులు కాగా ఎక్కువగానే సరఫరా అయినట్లు చెప్పారు. రేబాక, గొలగం గ్రామాల్లో యూరియా సరఫరాకు సిద్ధంగా ఉంచామని, రాబోయే రెండు రోజులలో పూడేరు, కుంద్రం, బవులువాడ, మార్టూరు రైతు సేవ కేంద్రాలకు యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. డీలర్ షాప్ లలో 259.54 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామన్నారు. రాబోయే రోజులలో మండలంలో సాగయ్యే అన్ని పంటలకు, మొత్తం సాగు విస్తీర్ణానికి యూరియా కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంకా యూరియా 232.5 మెట్రిక్ టన్నులు ఇండెంట్ పెట్టడం జరిగిందని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రెండు లక్షల 17 వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను మండలంలోని తుమ్మపాల గ్రామంలో ఏడుగురికి మంగళవారం టిడిపి మండల అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి) అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పేదలను ఆర్థికంగా ఆదుకోవడం కోసమే సీఎం సహాయనిధి చెక్కులు అందించడం జరుగుతుందని చెప్పారు.

ప్రజాశక్తి 7
బుధవారం 3 సెప్టెంబర్ 2025

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



ఆనందపురంలో రక్తదాన శిబిరంలో పంచకర్ల సందీప్

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంతం

జనసేన అధినేత, ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు సబ్బవరం మండలంలోని పలు గ్రామాల్లో కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి గండి దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గొట్టివాడలో ఉన్న జనరేషన్ యువ అనాధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. సబ్బవరం దుర్గమాంబ ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి అభిషేకాలు, పూజలు చేశారు. స్థానిక పీహెచ్‌సిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. అమృతపురం ప్రాథమిక పాఠశాలకు సీనియర్ నాయకుడు వెన్నెల నరేష్ తమ సొంత నిధులు రూ.2,50,000తో అభివృద్ధి పనులు చేపట్టారు. 40 మంది క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మజ్జి శివకుమార్, నెక్కెళ్ళ కెవిన్, సబ్బవరపు రవి పాల్గొన్నారు.

కోటవురట్లలో ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శివ దత్త కేకు కట్ చేశారు. మాకవరపాలెం మండలం జి కోడూరు గ్రామంలో అభిమానులు విద్యార్థులకు ప్లాంక్‌లు పంపిణీ చేశారు. ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులో సేనాపతి బాబూరావు తన కుమార్తె పేరిట ఏర్పాటు చేసిన శ్రీకుసుమకావ్య పౌండేషన్ ఆధ్వర్యాన మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. 140 మంది రక్తదానం చేశారు. పెనోగొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మునగపాక జనసేన కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. పీహెచ్సీ వద్ద రోగులకు రొట్టెలు, పండ్లు, పాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనకాపల్లిలో బొడ్డేడ మురళి, బియస్ఎంకె.జోగి నాయుడు, బుద్ధ శ్రీనివాసరావు ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాది, దిబ్బిడి, బుచ్చయ్యపేట, కండపూడి, గున్నెంపూడి, రాజాం, సీతయ్యపేట గ్రామాల్లో పవన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కశింకోట సత్యసాయి సేవాసమితిలో మధ్యాహ్నం అన్నదానం చేశారు. పిహెచ్‌సిలో రోగులకు పండ్లు, రొట్టెలు, కశింకోట పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు, బియ్యం పంపిణీ చేశారు. తాళ్లపాలెంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) కట్ చేశారు.

నక్కపల్లి జనసేన కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శివదత్, తోట నగేష్ ఆధ్వర్యంలో పవన్‌కల్యాణ్ బర్తడే కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. స్థానిక ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేశారు. నక్కపల్లిలో పవన్ కళ్యాణ్ అభిమాని మీగడ సత్తిబాబు ఆధ్వర్యం. బర్డే కేక్ కట్ చేశారు. మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో జనసేన నాయకులు పంచాయతీ పారిశుధ్య కార్మికుల కాళ్ల కడిగి, వారిని దుశ్శాలువాతో సత్కరించి, వినూత్నంగా తమ అధినేత జన్మదిన వేడుకను జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఎంపిడిఒ కొంకి అప్పారావు, పుట్ట గంగయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు. చీడికాడ మండలం బయలుపూడిలో జనసేన మండల అధ్యక్షులు జీవీ మూర్తి, ముర్రు ఈశ్వర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాతలకు మాజీ విసి ముర్రు ముత్యాల నాయుడు, ఎస్ఐ బి సతీష్ పండ్లు ఓఆర్ఎస్ అందించారు నాతవరంలో జనసేన నాయకులు అల్లాడ సురేష్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యచంద్ర ఆధ్వర్యంలో బర్తడే కేక్ కట్ చేశారు. మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. జనసేన మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, పోలుపర్తి శ్రీనివాస్, రేగుబళ్ల శివ, గండెం దొరబాబు, వూడి చక్రవర్తి, పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, సలాదుల ప్రసాద్ బాబు, దేవి, మీసాల సత్యనారాయణ పాల్గొన్నారు రోలుగుంట మండలం బుచ్చంపేటలో జనసేన నాయకులు బాలరాజు పీహెచ్‌సిలోని రోగులకు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ జానకి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

మధురవాడ శివశక్తినగర్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 100 మందిని వైద్యులు పరీక్షించి మందులు పంపిణీచేశారు. జనసేన భీమిలి ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, ఈమంది శ్రీను, కారి నరేష్ పాల్గొన్నారు. పిలకవానిపాలెం రామాలయంలో నాగోతి నరసింహనాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చంద్రంపాలెంలో సందీప్ పంచకర్ల కేక్ కట్ చేశారు. బివి.కృష్ణయ్య, శాఖరి శ్రీనుబాబు, పోతిన మీనాక్షి తిరుమలరావు పాల్గొన్నారు. సీతమ్మపేటలోని విశాఖ నగర జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రెహమాన్, కార్పొరేటర్ కందుల నాగరాజు, గుండు సురేషబాబు పాల్గొన్నారు. 42వ వార్డు పరిధి ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో పండ్లు, రొట్టెలను కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు పంపిణీచేశారు. నాగమణి, గారపాటి లక్ష్మి పాల్గొన్నారు. పద్మనాభం మండల కేంద్రంలోని కుంతీ మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలోని కల్యాణమండపంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 20 మంది రక్తం దానం చేశారు. పంచకర్ల నాగ సందీప్, కె.రామస్వామి నాయుడు, సంతోష్ పాల్గొన్నారు. పెందుర్తి రైతుబజార్‌లో రైతులకు అల్పాహారం పంపిణీచేశారు. 97వ వార్డు పరిధి దాట్ల కళ్యాణమండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు సహ 500 మంది రక్తదానం చేశారు. ఎన్ఆర్ఐ అచ్యుత్, దూది వెంకట్, డుంబారి ప్రభాకర్ పాల్గొన్నారు. ఆనందపురం రూరల్ జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. సందీప్ పంచకర్ల, కుప్ప రామలక్ష్మి, తమ్మిన అప్పలరాజు పాల్గొన్నారు. గోపాలపట్నంలో జనసేన నాయకుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యాన కేక్‌ను కట్‌చేశారు. అనంతరం బెహరా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. బెహరా విజయ రవితేజ, గునిశెట్టి శ్రీనివాసరావు, కంపర కోటీశ్వరరావు పాల్గొన్నారు. పవన్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నేత ఎల్లాజీ, భోగిన శ్రీనివాస పట్నాయక్ ఆధ్వర్యంలో జివిఎంసి 18వ వార్డులో జరిగాయి. రక్తదాన శిబిరంలో 45 మంది పాల్గొన్నారు. దక్షిణ నియోజకవర్గంలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమృతపురం పాఠశాలలో కేకుకట్ చేస్తున్న వెన్నెల నరేష్

పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు

మాడుగులలో పారిశుధ్య కార్మికులకు పాదపూజ చేస్తున్న జనసే నేతలు

నర్సీపట్నంలో పేదలకు దుప్పట్ల పంపిణీ

చీడిగుమ్మల పిహెచ్‌సి భవనాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి- గొలుగొండ/ నర్సీపట్నం టౌన్ : చీడిగుమ్మల పిహెచ్‌సి అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.8లక్షల నిధులను మంజూరు చేయడం హర్షణీయమని గొలుగొండ జెడ్‌పిటిసి సుర్ల వెంకట గిరిబాబు అన్నారు. అలాగే ఆసుపత్రి భవన నిర్మాణానికి కూడా స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి చేయాలని కోరారు. మంగళవారం నర్సీపట్నంలో విలేకర్లతో మాట్లాడుతూ, గత వైసిపి హయాంలో చీడిగుమ్మలతో పిహెచ్‌సి ఏర్పాటై, అప్పట్లోనే మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చొరవతోభవన నిర్మాణానికి ఎకరన్నర భూమి కేటాయించి, రూ. 2కోట్ల 60లక్షల నిధులను కూడా మంజూరు చేశారన్నారు. భవన నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయినా, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో భవన నిర్మాణం జరగలేదన్నారు. ఇపుడు ఆసుపత్రికి కేటాయించిన స్థలం అన్యాక్రాంతానికి గురవుతోందన్నారు. ఇటీవల స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి చీడిగుమ్మల సందర్శించినప్పుడు పుట్టింటి ఊరు మీద మమకారంతో ఆసుపత్రి అభివృద్ధికి రూ. ఎనిమిది లక్షల నిధులు మంజూరు చేయించడం హర్షనీయమన్నారు. ఈ నేపథ్యంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించి అప్పట్లో మంజూరైన నిధులతో కేటాయించిన స్థలంలో పిహెచ్‌సి భవన నిర్మాణానికి చొరవ చూపాలని కోరారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న బుజ్జి

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలో ఉపమాక గ్రామానికి చెందిన ప్రగడ లక్ష్యకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 54 వేల ఆర్థికసాయం చెక్కును మంగళవారం నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన ప్రగడ లక్ష్యకు రూ. లక్ష వరకు వైద్యానికి ఖర్చు అయ్యిందన్నారు. దీనిపై హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లడంతో, ఆమె స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థికసాయం మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రగడ వీరబాబు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి జగదీశ్వరరావు (శ్రీను), టిడిపి నాయకులు కొప్పిశెట్టి వాసు, ఎలమంచిలి రమణబాబు, ప్రగడ రాము పాల్గొన్నారు.

ఎల్లాజీకి సేవారత్న అవార్డు

అవార్డు గ్రహీత ఎల్లాజీకి అభినందన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : ఒక దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్ట్ ఎల్లాజీ సేవలను గుర్తించి ప్రజాసంకల్ప వేదిక జాతీయ కమిటీ రాష్ట్ర స్థాయి సేవారత్న అవార్డుతో సత్కరించింది. విశాఖపట్నం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేసి సత్కరించారు.. గ్రామాల్లో పేదలకు దుస్తులు, రగ్గులు పంపిణీ, వైద్య సహకారాలు, అన్నదానం వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఎల్లాజీ సేవలను గుర్తించి అవార్డు అందజేసినట్లు ప్రజా సంకల్ప వేదిక ఆర్‌టిఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నర్సింహమూర్తి తెలిపారు.

వైద్యసేవలు మెరుగు పరచాలని వినతి

ప్రజాశక్తి- రావికమతం: జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోనూ రోగులకు మెరుగైన వైద్య సదుపాయం అందేలా తగు చర్యలు తీసుకోవాలని రావికమతం మండలం గుడ్డిప గ్రామానికి చెందిన గల్లా రాజేశ్వరరావుకోరారు. మంగళవారం అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎపి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

డిజిటల్ అసిస్టెంట్ లేక ఇక్కట్లు

ప్రజాశక్తి - ఆనందపురం: మండలంలోని గొట్టిపల్లి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేసిన మధుసూదన్ బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో వచ్చిన శివ మనోహర్‌ను డిప్యూటేషన్‌పై విశాఖ డిపిఒ కార్యాలయానికి పంపారు. దీంతో ప్రస్తుతం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేరు. వివిధ సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాల దరఖాస్తులు చేసుకోవడానికి గొట్టిపల్లి పంచాయతీలోని వెంకటాపురం, చీమలమెట్టపాలెం, గొట్టిపల్లి కల్లాలు గ్రామాల నుండి సచివాలయానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సేవలు అందడం లేదు. డిప్యూటేషన్‌పై పంపిన డిజిటల్ అసిస్టెంట్‌ను గొట్టిపల్లి సచివాలయంలోనే విధులు నిర్వహించేలా చూడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇంటింటా చెత్త సేకరించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : ప్రతి ఇంటా తడి పొడి చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని ఎంపిడిఒ డి సీతారామరాజు, డిప్యూటీ ఎంపిడిఒ చలపతిరావు ఆదేశించారు. మంగళవారం మండలంలో గుల్లిపాడు గ్రామంలో పర్యటించి, శానిటేషన్ పనులను పరిశీలించారు. తడి పొడి చెత్త సేకరణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో చెత్తకుప్పలు కనిపించకుండా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు సూచించారు. పాఠశాలను సందర్శించి, మరుగుదొడ్లను పరిశీలించారు. వాటర్ ట్యాంక్ క్లోరినేషన్ చేయించారు. చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.

.పారిశుధ్య కార్మికులకు సూచనలు చేస్తున్న ఎంపిడిఒ

గిరి గ్రామాలకు గ్యాస్ సరఫరా చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో వినియోగదారుల ధర్నా

తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న వినియోగదారులు

ప్రజాశక్తి- రావికమతం: రోడ్డు సదుపాయం ఉన్న గిరిజన గ్రామాలకు గ్యాస్ సరఫరా చేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు మాట్లాడుతూ రావికమతం మండలం టి.అజ్జాపురం, కొట్నా బిల్లి పంచాయతీ పరిధిలో గిరిజన గ్రామాలైన పి. కొట్నాబెల్లి, కె.కొట్నా బిల్లి, రామన్న దొరపాలెం, గదభపాలెం గ్రామాల్లో 180 మంది గ్యాస్ వినియోగదారులున్నారని, వారంతా గ్యాస్ తెచ్చుకోవాలంటే రావికమతం సాయి చరిస్మా గ్యాస్ ఏజెన్సీకి వెళ్లాల్సి వస్తోందన్నారు. తమ గ్రామాల నుంచి రావికమతం గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి గ్యాస్ తెచ్చుకోవాలంటే రాను పోను 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సివస్తోందని, దీంతో ఛార్జీలతో పాటు రూ.200 అదనపు భారం వినియోగదారులు భరించాల్సి వస్తోందన్నారు. ఆయా గ్రామాలకు రోడ్డు సదుపాయం ఉన్నప్పటికీ గ్యాస్ ఏజెన్సీకి బండలను సరఫరా చేయక పోవడం చాలా దారుణం అన్నారు. నెలకు రెండుసార్లు ఆయా గ్రామాలకు ఏజెన్సీ ద్వారా గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ ఎవరికి వస్తుందో, రాలేదో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. గిరిజనుల ఆవేదనను పరిగణనలోకి తీసుకుని గిరిజన గ్రామాలకు తక్షణమే గ్యాస్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని, లేకుంటే కలెక్టరేట్ వద్ద గ్యాస్ వినియోగదారులతో కలిసి ఆందోళన చేస్తామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె గోవిందరావు హెచ్చరించారు.

41వ రోజుకు రిలే దీక్షలు

దీక్షల్లో పాల్గొన్న జి.కోడూరు దళిత రైతులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :క్వారీని రద్దు చేయాలని జి కోడూరు దళిత రైతులు చేస్తున్న రిలే దీక్షలు 41వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం మాకవరపాలెం మండలం ఎఎమ్ నాయకులు శ్రీను వచ్చి దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, దళిత రైతులు 41రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. కూటమి ప్రభుత్వం దళితుల కోసం పని చెయ్య దని, దళితులంటే చిన్నచూపు చూస్తూ భూములు పోతున్నా వారి ఆవేదనను పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే స్పందించి క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో రైతుసంఘం నాయకులు అప్పారావు, పెంటయ్య, మారేసు లావరాజు, నాగభూషణం పాల్గొన్నారు

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

తనిఖీలు చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ అధికారి బి.రవికుమార్, బి.అప్పలనాయుడు ఆధ్వర్యంలో మండలంలోని ఎ.ఎల్.పురం, కొత్తమల్లంపేట, చోద్యం, కొత్తఎల్లవరం, గొలుగొండ, పాతమల్లంపేటలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. అధిక ధరలకు ఎరువులు విక్రయించడం, గొడౌన్‌లో ఉన్న ఎరువుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సుధారాణి పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి ర్యాంకర్లకు అభినందన

అభినందిస్తున్న జనసేన నేతలు

ప్రజాశక్తి -చీడికాడ : ఇటీవల మెగా డిఎస్‌సిలో మంచి ర్యాంకులతో ఉపాధ్యాయ ఉద్యోగాలకు అర్హత సాధించిన చీడికాడ మండలం బయలుపూడి గ్రామానికి చెందిన గంజి రవి, గాడి అనిల్, ఆర్.త్రినాధరావులను జనసేన నాయకులు జీవి మూర్తి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరిం చారు ఉమ్మడి విశాఖ జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 1,15, 25 ర్యాంకులను సాధించడంపై అభినం దించారు. కార్యక్రమంలో మాజీ విసి ముత్యాల నాయుడు ఎస్‌ఐ బి సతీష్, గ్రామ సర్పంచ్ జాజిమొగ్గలు ఉన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థికి నగదు ప్రోత్సాహం

ఇంటర్మీడియట్‌లో అత్యధిక (982/1000) మార్కులు సాధించిన బయలుపూడిలో నిరుపేద కుటుంబానికి గ్రామానికి చెందిన గుమ్మిడి సంతోషికి జనసేన సీనియర్ నాయకులు ముర్రు ఈశ్వర్ సమకూర్చిన రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాన్ని సర్పంచ్ జాజిమొగ్గల సత్యనారాయణ అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

భూలోకమ్మ గుడి అభివృద్ధికి విరాళం

విరాళం అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి- రావికమతం: మండలంలో గుడ్డిప గ్రామంలో భూలోకమ్మ గుడి అభివృద్ధికి అగనంపూడి గ్రామానికి చెందిన మోటూరి కృష్ణయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు వెంకటరమణ, గోవింద, గంగరాజు రూ. 5016 విరాళాన్ని మంగళవారం గ్రామ టిడిపి నేత మజ్జి అప్పారావు (కొండయ్య)కు అందజేశారు. ఈ

శత శాతం ఉత్తీర్ణత లక్ష్యం

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

మాట్లాడుతున్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, ఉన్నత విద్యాలయాలు, సాంకేతిక కళాశాలతో సహ అన్ని విద్యా సంస్థలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి మంగళవారం విద్యాశాఖపై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, వసతిగృహ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, విద్యార్థుల ఆరోగ్యం, మౌళిక సదుపాయాలు, శక్తి క్లబ్‌ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకూడదన్నారు. విద్యాసంస్థలలో ప్రతి తరగతికి తల్లిదండ్రులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. మూడు రోజులకు మించి విద్యార్థి హాజరుకాకపోతే వెంటనే తల్లిదండ్రులను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియెట్ స్థాయిలో గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని, బాల్యవివాహాలు కారణమైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, బాల కార్మికులుగా మారినా, వలసలు కారణమైనా అంటువంటి విద్యార్థులను వసతిగృహాలలో చేర్పించాలని కోరారు. వసతి గృహాలలో మంచినీరు, ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు, వెనుకబడిన, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలు అరికట్టాలి

జిల్లాలో బాల్యవివాహాలు జరుగకుండా అరికట్టాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ, శిశుసంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బాల్యవివాహాలు, కౌమారదశలో గర్భిణీలు, చిన్నపిల్లలు, బాలింతలలో పౌష్టికాహారలోపం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఎం.హైమావతి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎన్.సూర్యలక్ష్మి, మెడికల్ అధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు

బోరు బాగుచేయిస్తున్న సర్పంచ్, తదితరులు

ప్రజాశక్తి- రావికమతం: మండలంలో కవగుంట పంచాయతీ శివారు బుడ్డిబంద గ్రామంలో పాడైన మంచినీటి బోరును మంగళవారం సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు, ఉప సర్పంచ్ కిముడు రమేష్ గంగాభవాని ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి సూర్యకుమారి, ఉపసర్పంచ్ గంగాభవాని మాట్లాడుతూ బోరు పాడైన విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆర్డబ్ల్యుఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే మెకానిక్ సోమునాయుడును గ్రామానికి పంపించి బోరు మరమ్మతులు చేపట్టారు. దీంతో 40 కుటుంబాల గిరిజనుల తాగునీటి కష్టాలు తీరినట్లయ్యిందన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు నెంబరు గుళ్ళ బాబ్జి, మాజీ ఎంపీటీసీ గుళ్ళ వరహాలు దొర, గ్రీన్ అంబాసిడర్ కల్యాణం పాల్గొన్నారు.

రద్దీకి తగినట్లుగా ఆర్టీసీ బస్సులు పెంచాలి : ఐద్వా

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వం స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో పథకం విజయవంతం కావటానికి బస్సులు పెంచాలని ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి వరలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం వలన బస్సులలో రద్దీ విపరీతంగా పెరిగిందని, దీని వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉదయం పూట, సాయంత్రం పూట ఆఫీసులకు వెళ్లి వచ్చేవారు, స్కూలుకి కాలేజీలకి వెళ్లి వచ్చేవారు అనారోగ్యానికి ఎక్కువగా గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రయాణికులతో కిటకిటలాడుతున్న బస్సులు కొన్ని స్టేజీలలో ఆపడానికి వీలుపడటం లేదని తెలిపారు. దీనివలన వృద్ధులు, మహిళలు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. విద్యార్థులు చాలా బస్సులలో గేటు వద్ద వేలాడి ప్రమాదకరమైన స్థితిలో ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అధికారులు స్పందించి ఈ పథకం విజయవంతం కావాలంటే ప్రయాణికులకు సరిపడ బస్సులను సకాలంలో నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పాఠశాల ఆవరణలో నీరు నిల్వ

- ఇబ్బంది పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నీటిలో నడిచి వస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపునీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు 267 మంది బాల, బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. స్కూల్ ప్రధాన ద్వారం నుండి నడిచే వెళ్లే రోడ్డులో అడుగు మేరకు నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వర్షపునీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులకు చెబుతున్నప్పటికీ ఫలితం లేకపోయింది. గ్రౌండ్‌లో కూడా నీరు నిల్వ ఉండడంతో విద్యార్థులు ఆడుకోడానికి వీల్లేకుండా ఉంది. నీటి నిల్వ వల్ల రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యలపై ఉన్నత అధికారులు దృష్టి పెట్టి నీరు నిల్వ లేకుండా చూడాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.